# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త





### ఎటు చూసినా భక్త జనం

## శివనామస్మరణతో పునీతం

### శివరాత్రిని మరపిస్తున్న మహిళలు దీపాలతో నివేదన





శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది.కార్తిక మాసం నాల్గవ సోమవారం కావటంతో మహిళా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఆలయం శివరాత్రిని మరపించింది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాయలంలో సోమవారం గుక్కతిప్పుకునే వీలులేని విధంగా రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటారు. ఎంతో నమ్మకంతో శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుంటారు. అలాగే ఈ ఏడాది కూడా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.దాంతో భక్తుల రద్దీని దృష్టి లో ఉంచుకున్న అధికారులు ముందు చూపుతో తోసులాటకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న ఇఒ సమయస్ఫూర్తితో ముందు చూపుతో ఇన్‌అవుట్ అంటూ చర్యలు తీసుకున్నారు.దాంతో భక్తులు ప్రశాంతతో దర్శనాలు చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నా వ్యవస్థలో లోపాలు భక్తులను తిప్పలకు గురి చేస్తుంది.గంటల తరబడి క్యూలైన్ల లో నిరీక్షించలేక తల్లడిల్లారు.

**ఎటు చూసినా శివనామస్మరణే:**

సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం,శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో ఉన్న నీటిలోనే స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే ఇఒ బాపిరెడ్డి ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామిఅమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**ప్రసాదాలతో పాటు నిత్యాన్నదానం:**

ఆలయానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా దేవస్థానం బస సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం ఎంతో ఉపయోగకరంగా ఉంది. మహిళా భక్తులు దీపాలు వెలిగిం చుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసారు.అయితే దర్శనాలకు సంబంధించి దళారుల ఇష్టారాజ్యంగా మారింది. ఎటు చూసినా జనమే పర్యవేక్షణ కొదవే. భక్తుల నుంచి దోచుకున్న వారికి దోచుకున్నంత మహాదేవా అన్నట్లు మారింది. కంచుగడపల వద్ద పర్యవేక్షణ లేదు. ఇక ఆలయ అధికారులు సిబ్బంది ఎవరికి వారే అన్నట్లు మారారు.దాంతో దళారుల ఇష్టారాజ్యంగా మారింది.

## 27 మంది సచివాలయ సిబ్బందిపై వేటు!

### - కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, నవంబర్ 17 ప్రభాతవార్త:

గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో అనధికారికంగా సెలవుల్లో వున్న 27 మంది సిబ్బందిపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 612 గ్రామ, వార్డు సచివాలయాలు వుండగా వీటిలో 4,477 మంది సిబ్బంది విధులు నిర్వర్తించాల్సి వుంది. అయితే ప్రస్తుతం 4,040 మంది సిబ్బంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. మిగిలిన 437 మంది సిబ్బంది విధులకు హాజరు కావడం లేదని మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందజేశారు. విధులకు హాజరు కాని 437 మందిలో 152 మంది మెడికల్ సెలవులో వుండగా, మరో 251 మంది సిబ్బంది వివిధ శాఖల్లో డిప్యుటేషన్లపై విధులు నిర్వహిస్తున్నారు. మరో 27 మంది సిబ్బంది అనధికారిక సెలవులో వున్నట్లు గుర్తించారు. సచివాలయ పరిధిలో విధులు నిర్వర్తించాల్సిన సిబ్బంది అనధికారిక సెలవులో వుండటంపై కలెక్టర్ సుమిత్‌కుమార్ వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మెడికల్ లీవులో వున్న 152 మంది సిబ్బందిని మెడికల్ బోర్డుకు పంపించి పరీక్షలు నిర్వహించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రోటోకాల్ విధులు సక్రమంగా నిర్వహించండి...

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు



రేణిగుంట నవంబర్ 17 ప్రభాతవార్త

భారత ప్రధాని ద్రౌపతి ముర్ము ఈనెల 20, 21 తేదీలలో తిరుపతి పర్యటనకు వస్తున్న సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బందోబస్తు జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఇతర అధికారులను హెచ్చరించారు. రాష్ట్రపతి రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక నేపథ్యంలో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రత, బందోబస్తు విషయంలో జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్, ఎస్పి దిగువ స్థాయి అధికారులను హెచ్చరించారు. రాష్ట్రపతి సందర్శించే అన్ని ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో పరిశీలించారు. ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలకూడదని పోలీస్ అధికారులకు దశ దిశ నిర్దేశం చేశారు. సమావేశంలో ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీనివాసరావు, నాగభూషణరావు, వెంకట రాముడు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాదం, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనురాగ్ యాదవ్, టిటిడి వీఎస్ఓ గిరిధర్, ఐబీ అధికారి శిరీష, డీఎస్పీలు రామకృష్ణ ఆచారి, చిరంజీవి, చంద్రశేఖర్, భక్తవత్సలం, రామకృష్ణ, చిరంజీవి, ప్రసాద్, రాంబాబు, అంకారావు, వెంకటరమణ, స్థానిక రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు, డీఎఫ్ఓ రమణయ్య, డిఎంహెచ్వో బాలకృష్ణ నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వరరావు, డిపిఓ సుశీల దేవి, డి ఐ పి ఆర్ ఓ గురు స్వామి శెట్టి, రేణిగుంట తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి అర్బన్ తాహసిల్దార్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో వైభవంగా కార్తీక దీపారాధన



కాణిపాకం, నవంబర్ 17 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో కార్తీకమాసం సోమవారం కార్తీక దీపారాధన ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం శివునికి అత్యంత ప్రీతి పాత్రమైన మాసం. కార్తీకమాసంలో ప్రతి సోమవారం శివాలయాలలో దీపాలను వెలిగించి మహిళలు మొక్కులు తీర్చుకుంటుంటారు. ఈమేరకు వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమణికంఠేశ్వరాలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టుకింద మహిళలు సోమవారం రోజున ఉదయం నుండి రాత్రి వరకు పెద్దఎత్తున దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా వుండగా ఆలయంలో ఉదయం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



### చిన్నశేష వాహనంపై వాసుదేవుని అలంకారంలో లోకమాతాదేవి

తిరుచానూరు నవంబర్ 17 ప్రభాత వార్త :

శ్రీ పద్మావతి అమ్మవారు ఆలయంలో ధ్వజ ఆరోహణంతో కార్తీక బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమైనది. ఇందులో భాగంగా సాయంత్రం చిన్న శేష వాహనంపై వాసుదేవుని అలంకారంలో లోకమాత పద్మావతి దేవి భక్తులను అనుగ్రహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని సుప్రభాతంతో మేలుకొలుపు సహస్రనామార్చన నిత్యర్చన నిర్వహించారు. అనంతరం నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజస్థంభ తిరుమంజనం చేపట్టారు. బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమైంది. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ ముఖమండపం వద్ద చేసి కన్నుల పండుగగా స్నపన త్రిమంజనం నిర్వహించారు. తర్వాత అమ్మవారిని వాహన మండపం వద్దకు తీసుకువచ్చి పుష్పాలు మరియు వజ్రవైడూర్య మణి, మాణిక్యాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం పరమ వాసు దేవుని అలంకారంలో పద్మావతి దేవిని చిన్న శేష వాహనంపై కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారు తిరమాడవీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కర్పూర నీరాజనాలతో అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, ఛిన్నజీయర్ స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జెఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరిడెంట్ రమేష్,ప్రసాద్, ఏవీఎస్ రాధాకృష్ణమూర్తి, ఆర్జిత ఇన్స్పెక్టర్ చలపతి, వాహనం ఇన్స్పెక్టర్ సుభాస్కర్, ప్రసాదం ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మామిడి రైతుకు నిర్ధేశిత గడువులోపు చెల్లింపులు

### పల్ప్ ఫ్యాక్టరీ యాజమానులతో జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



చిత్తూరు, నవంబర్ 17 ప్రభాతవార్త:

మామిడి రైతులకు పల్ప్ ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన బకాయిలను నిర్దేశిత గడువులోపు చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఎఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన మామిడి పండ్ల పరిశ్రమల యాజమానులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, మామిడి పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు, అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మామిడి రైతుల సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. మామిడి కేజీకి రూ.4 ప్రోత్సాహక ధర ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికే మామిడి రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.183 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. కేజీ మామిడికి పల్ప్ ఫ్యాక్టరీలు మామిడి రైతులకు రూ.8 చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఫ్యాక్టరీలు రైతుల క్షేమంను గుర్తించుకుని ధాతృత్వంతో ధరలు చెల్లించాలన్నారు. రైతులకు నిర్దేశిత సమయం నిర్ధేశించుకుని ఆ మేరకు వారికి చెల్లింపులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ యాజమానులు రైతులకు కేజీపై ఏ మేరకు ధర చెల్లిస్తారు! ఏ తేదీల్లో చెల్లిస్తారు! అనే విషయాలను సమగ్రంగా వివరణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన ధర చెల్లించడం వీలు లేని సమయంలో పల్ప్ ఫ్యాక్టరీలు చెల్లించదగ్గ ధరను వీలైనంత త్వరగా చెల్లించేలా కలెక్టర్‌కు ప్రతిపాదించాలన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జూన్, జులై నెలల్లో మామిడి రైతుల నుండి 2.40 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని పల్ప్ ఫ్యాక్టరీలు సమీకరించడం జరిగిందన్నారు. జులై నెల మధ్యలో మామిడి ధరలు పెరిగి రైతులకు మంచి ధరలు వచ్చాయన్నారు. జిల్లాలో కొన్ని పల్ప్ ఫ్యాక్టరీలు రైతులకు చెల్లిస్తున్న మద్దతు ధరలు తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరిలో చెల్లిస్తున్న ధరల కంటే తక్కువగా వున్నాయన్నారు. మద్దతు ధర విషయంలో ఫల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు, రైతులు పరస్పర సహకారంతో మాత్రమే అభివృద్ధి చెందాలన్నారు. పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు మాట్లాడుతూ యూరోపియన్ దేశాల్లో దిగుమతి సుంకాలు ఎక్కువ కావడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని తమ నిస్సహాయతను వ్యక్తం చేశారు. మ్యాంగో పల్ప్‌పై విధిస్తున్న జిఎస్టీని తగ్గించాలన్నారు. అలాగే జిల్లాలో మ్యాంగో బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఉద్యానశాఖ డిడి మధుసూధన్‌రెడ్డి, పల్ప్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వామ్మో చిరుత...!

### -గొర్రెల మందపై దాడిలో రెండు గొర్రెలు మృతి

### -వరుస దాడులతో బెంబేలెత్తున్న రైతులు



చౌడేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త

చిరుత ఈ ప్రాంత రైతులకు కంట నిద్రలేకుండా చేస్తోంది. మూడు నుంచి ఆరు నెలలకొకసారి దాడులు చేస్తుండటంతో రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పరికిదొనకు చెందిన నీలంరెడ్డి గొర్రెల మందపై చిరుత దాడిచేసి 2గొర్రెలను అడవిలోకి తీసుకెళ్ళినట్లు రైతు వాపోయాడు. పరికిదొనకు సమీపంలోని కాటమరాజు ఆలయం వద్ద వున్న ఎద్దలకొండ నుంచి పొలంలో వున్న గొర్రెలమందపై తాను చూస్తుండగానే చిరుత దాడి చేసిందనీ, గట్టిగా కేకలు వేయడంతో గొర్రెలెత్తుకెళ్ళిందని రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. గతంలో ఇదే చిరుత అంకాలమ్మ కొండ, మదుకూరుఏకశిగుట్ట, కడియాలకుంట తదితర ప్రాంతాల్లో గొర్రెలు, మేకలు, పాడిఆవులను చంపి తిన్న సంఘటనలున్నాయి. అటవీ ప్రాంతానికి సమీపంలో ఏదో ఒకరోజు దాడి చేయడం ఫారెస్టు అధికారులు వచ్చి పంచనామా చేసి వెళ్ళడం మినహా తమకేమీ ఒరిగిందిలేదని రైతులంటున్నారు.

## ప్రదిక్షిణలు చేస్తున్నా పట్టించుకోరా!

### - కలెక్టరేట్ ఎదుట యువతి ఆత్మహత్యాయత్నం!



చిత్తూరు, నవంబర్ 17 ప్రభాతవార్త:

తమ భూ సమస్య పరిష్కరించాలని క్షేత్ర స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు పలుమార్లు విన్నపాలు చేసుకుని ప్రదిక్షిణలు చేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోకపోవడంతో మానసిక వేదన చెందిన ఓ యువతి కలెక్టరేట్‌లో సోమవారం ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుండగా వి.కోట మండలం మిట్టూరు గ్రామంకు చెందిన నందిని(22) అక్కడికి చేరుకుని తాను తెచ్చుకున్న పిడుదల మందును తాగి ఆత్మహత్యా యత్నం చేసుకోవడానికి ప్రయత్నించింది. ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన నందినిని పోలీసులు సత్వరం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు ఆమె తీసుకున్న విషంను ముక్కు ద్వారా తీసివేశారు. నందిని పలుమార్లు తమ ఇంటి పరిసరాల్లో వున్న భూ సమస్యను పరిష్కరించాలని అర్జీలు పెట్టుకుని కాళ్ళు అరిగేలా తిరుగుతున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో సోమవారం నందిని తన భర్త, తల్లితో కలిసి కలెక్టరేట్‌కు వచ్చింది.

### రాష్ట్రపతి పర్యటనలో

## మరింత అప్రమత్తత అవశ్యం

### -లోటుపాట్లు కలగకుండా సకల ఏర్పాట్లు

### -అత్యున్నతస్థాయి సమావేశం



తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:

భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము రెండురోజుల తిరుపతి,తిరుమల పర్యటనకు ఈనెల 20వతేదీ విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె పర్యటనలో అన్ని విభాగాలు, టిటిడి ,జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి ఆదేశించారు. చిన్నపాటి లోటుపాట్లు లేకుండా సమన్వయంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రపతి ముర్ము శ్రీవారి దర్శనం, ఆలయం అతిదిగృహాల వద్ద కల్పించాల్సిన భద్రత పరమైన అంశాలు, ఏర్పాట్లుపై సోమవారం సాయంత్రం తిరుమల పద్మావతి విశ్రాంతి భవనంలో కేంద్ర భద్రత అధికారులతో, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వేంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సంయుక్తకలెక్టర్ మౌర్య, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, రామకృష్ణ, ఎస్‌బి డిఎస్పీ వెంకటనారాయణ, సిఐ మద్దయ్యాచారి. డిఎస్పీలు కె.విజయశేఖర్, రామకృష్ణమ ఆచారి, భక్తవత్సలం,ప్రసాద్ ,తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఇఒ పి. హరీంధ్రనాథ్, విఎస్ఒ గిరిధర్ తదితరులతో కలసి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి సమీక్షించారు. 20వతేదీ సాయంత్రం తిరుచానూరుకు చేరుకుని శ్రీపద్మావతిఅమ్మవారిని దర్శించుకోని, అక్కడ నుండి తిరుమలకు చేరుకుంటారు. రాత్రి బసచేస్తారు. 21వతేదీ వేకువజామున స్వామివారి అభిషేకసేవలో పాల్గొనే అవకాశం ఉంది. రాష్ట్రపతిపర్యటనలో ప్రముఖులు కూడా వచ్చే అవకాశం ఉన్నందున భద్రత పరంగా అత్యున్నతస్థాయిలో ఉండేలా చూడాలన్నారు. ప్రముఖులు ముఖ్యులను తప్ప మరెవరికీ అనుమతించకూడదని నిర్ణయించారు. ఆలయం వద్ద భద్రతపరంగా తీసుకోవాల్సిన చర్యలపై పరిశీలించారు.

## సిట్ కస్టడీలో చిన్నఅప్పన్న



తిరుపతి,నవంబర్ 17ప్రభాతవార్త:

గోవిందుని లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కీలక పరిణామంలో సూత్రధారుల పాత్ర తేల్చడంలో ప్రధానమైన మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఏ చిన్నఅప్పన్నను సిట్ కస్టడీకి తీసుకుంది. సోమవారం ఉదయం నెల్లూరు జైలునుండి తిరుపతికి తీసుకువచ్చిన సిట్ అధికారులు అత్యంత పోలీసు భద్రత నడుమ అతనిని రుయాకు తరలించి వైద్యపరీక్షలు చేయించారు. అక్కడ నుండి సిట్ కార్యాలయంకు తీసుకెళ్ళారు. అక్కడ ఉదయం నుండి రాత్రి వరకు విచారణ చేశారు. సిట్ బృందం రిమాండ్ రిపోర్టుల్లోని ఆధారాల మేరకు మరింత సమాచారం రాబట్టినట్లు తెలిసింది. ఐదురోజులు పాటు విచారణలో గతంలో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉన్న డెయిరీలు నెయ్యిని సరఫరా చేసేందుకు మీ పాత్ర ఎంతవరకు ఉన్నది,కనీసం నెయ్యి సరఫరా చేయడంలో అర్హత లేకున్నా మీరు వారితో జరిపిన సంభాషణలకు ఎవరి ప్రోద్బలం చేశారు,వారితో మాట్లాడమని ఎవరు చెప్పారనే ప్రశ్నలు సోమవారం సిట్ అధికారులు చిన్నఅప్పన్నను అడిగి వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. మీ బ్యాంకు ఖాతాల్లో లావాదేవీలోల్ల కోట్ల రూపాయలు ఉండటం ఎక్కడిది,ఎవరి నుండి ఆ నగదు లావాదేవీలు జరిగాయని అడిగి సమాచారం సేకరించారు.





తిరుపతి కలెక్టరేట్‌లో ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు , చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

## మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

– ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు

**గుడుపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త**

గుడుపల్లె మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధి కారులు సమన్వయంతో పనిచేయాలని ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు కోరారు. సోమవారం ఎంపిపి వరలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభు త్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి గురించి అధికారులు ప్రజలకు తెలియజేయాలన్నారు. అనంతరం వివిధ సమస్యలపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో జడ్పీటిసి కృష్ణమూర్తి, ఎంపిడిఒ రాధాకృష్ణ, తహశీల్దార్ సీతారాం, ఎంఇఒ శ్రీదేవి, రెస్కోడైరెక్టర్ అమీర్, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం



**శాంతిపురం, నవంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలో తెదేపా బలోపేతానికి నేతలు, కార్య కర్తలు కృషి చేయాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ ముని రత్నం పేర్కొన్నారు.సోమవారం చెంగుబళ్ల, 121 పెద్దూరులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో జరిగేలా చూడాలన్నారు. అలాగే సంక్షేమ పథకాల్లో అర్హులకు లబ్ది కలిగించాలన్నారు. ప్రజలకు జరుగుతున్న మంచిని వివరించాలన్నారు. కార్యక్ర మంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌నాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, విశ్వనాథనాయుడు, గోపాల్, చంద్ర, మణి, రమేష్, లోకి, శ్యామల, పుష్ప, శకుంతల పాల్గొన్నారు.

## ఘనంగా కఠారి దంపతుల వర్ధంతి

**చిత్తూరుహెల్త్, నవంబర్ 17 ప్రభాతవార్త:**



దివంగత మాజీ మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్ల 10వ వర్ధంతి సోమవారం చిత్తూరు నగర పరిధిలో ఘనంగా నిర్వహించారు. నగర పరిధిలోని పలు కూడళ్ళు, ప్రాంతాల్లో కఠారి దంపతుల వర్ధంతిని పురస్కరించుకుని చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు, కఠారి అభిమానులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కట్టుకాలువ వీధిలో ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలతలు పాల్గొని అన్నదానం చేశారు. గిరింపేట చౌడేశ్వరమ్మ గుడి ఆవరణలో డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జ్ మహేశ్వర్ ఆధ్వర్యంలో, గాంధీ సర్కిల్, దర్గా సర్కిల్, ఇరువారం సర్కిల్, కట్టుకాలువ వీధిల్లో కఠారి అభిమానులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు కందప్రసాద్, గుణశేఖర్, కోలాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాను వీడి తెదేపాలో చేరికలు

**కుప్పం, నవంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని వసనాడుకుచెందిన వైకాపా నేతలు ఆర్ముగం,మురుగేష్, మునెప్పలు సోమవారం ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో వైకాపాను వీడి తెదేపాలోకి చేరారు. ఈసందర ్భంగా వారికి డా॥ కంచర్ల పార్టీ కండువాలు కప్పి సాదర ంగా పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో వైస్‌ఛైర్మన్ తనిఖీ

**కుప్పం, నవంబర్ 17 ప్రభాతవార్త**



స్థానిక ఏరియా ఆస్పత్రిలో సోమవారం సాయంత్రం ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను అక్కడఅందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందిస్తున్నారా లేదా అని వాకబు చేశారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు నాణ్యమైన వైద్యం తప ్పక అందించాలని ఆదేశించారు.

## ఏనుగుల దాడుల్లో పంటలకు నష్టం

**రామకుప్పం, నవంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని ననియాల తాండా సమీపంలో రైతులు సాగుచేసిన పంటలను జంట ఏనుగులు ధ్వంసం చేశాయి. గ్రామానికి చెందిన దశరథ నాయక్, సామి నాయక్, రవినాయక్, నాగరాజ్ నాయక్‌లు సాగు చేస్తున్న వరి, రాగిపంటలతో పాటు టెంకాయ చెట్లకు నష్టం కలిగించాయి. అటవీ అధికారులు రైతులు అప్రమత్తంగా ఉంటూ రాత్రిపూట పొలాల వద్దకు వెళ్లరాదని హెచ్చరిస్తున్నారు. కాగా పంటలు కోల్పోయిన తమకు పరిహారం ఇవ్వాలని రైతులు కోరారు.

## మిట్టపల్లిలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**రామకుప్పం, నవంబర్ 17 ప్రభాతవార్త**



మ ండలంలోని మిట్టపల్లిగ్రామంలో ఈనెల 21–23 తేదీల్లో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్య క్రమంను నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. 23న అమ్మవారి మూలవిరాట్ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## పికెఎం ఉడా ఛైర్మన్‌చే ఏర్పాట్ల పరిశీలన

**శాంతిపురం, నవంబర్ 17 ప్రభాతవార్త**

సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనమ్మ పర్యటన ఏర్పాట్లను శాంతిపురంలో పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు పరిశీలించారు. మండల కేంద్రంలోని కాంప్లెక్స్ ప్రారంభోత్స వంతో పాటు తుమ్మిశి చెరువుకు నారా భువనమ్మ జలహారతి నిర్వహిస్తారన్నారు.టిడిపి మండల అధ్య క్షుడు ఉదయ్‌కుమార్,నేతలుజనార్ధనరెడ్డి,విశ్వనాథనాయుడు, రమేష్, రాజు, పంచాయతీ కార్యదర్శి స్వాతి పాల్గొన్నారు.

## నేటినుంచి పాఠశాలల్లో ఆధార్ శిబిరాలు

**బైరెడ్డిపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో రెండో విడత ఆధార్ శిబిరాలు మంగళవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఇఒ జనార్ధనరెడ్డి తెలిపారు. సోమవారం సచివాలయ ఉద్యోగులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మొదటి విడతలో మిగిలిపోయిన పదిహేను ఏళ్లలోపు విద్యార్థులకు రెండో విడత ఆధార్ అప్‌డేట్ తప్పక చేయించాలని ఆదేశించారు.

## చెరువులో అనుమానస్పద రీతిలో వ్యక్తి మృతి

**పాకాల, నవంబర్ 17, ప్రభాతవార్త**



పాకాల మండలం, దామలచెరువు పంచాయితీ కుక్కల పల్లి వద్ద లింగంపల్లి చెరువులో అనుమా నాస్పదంగా మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మృతదేహం చెరువులో నీటి పై తేలతుండగా స్థానికులు గుర్తించి పాకాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. పాకాల పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మాణిక్ బోరి(40) జనతాడ జిల్లా, కమాడి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. వీరి తమ్ముడు పంకజ్ దామలచెరువు వద్ద పనిచేయుచున్నారు వీరి బంధువులు కూడా ఉన్నట్టు తెలిపారు. చనిపోయిన వ్యక్తికి పెళ్లి అయ్యి ఇద్దరు సంతానం కలరు. శనివారం ఇటుకల బట్టి ఓనర్ కరీం వద్ద డబ్బులు తీసుకుని వెళ్ళినాడు నాటినుండి తిరిగి రాలేదు.చనిపోయిన వ్యక్తితో పాటు అక్కడ పనిచేసే వ్యక్తులు వైన్స్ షాపుకు పోయి మద్యం సేవించారు. మాణిక్ లిక్కర్ షాప్ వద్దనే ఉండి రాత్రి వరకు తాగి చెరువు వద్దకు వచ్చి పడిపోయాడు. ఆదివారం ఉదయం బట్టి ఓనర్ కరీముల్లా మాణిక్ గురించి విచారించారు అక్కడ ఉన్న వారు తెలియదని చెప్పారు. చెరువులో ఉన్న శవాన్ని చూసి తమ వాడేనని ఇటుకల బట్టి ఓనర్ కరీముల్లా తెలిపారని పోలీసులు తెలిపారు. పాకాల సీఐ సుదర్శన్ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిగ్రీ అధ్యాపకురాలికి డాక్టరేట్



**పుత్తూరు, నవంబరు 17 ప్రభాతవార్త :** పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చరిత్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డాక్టర్ కె.సావిత్రి పిహెచ్‌డి పొందారు. గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీకి చెందిన డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షణలో 'రోల్ ఆఫ్ ద పొలిటికల్ స్కూల్స్ ఇన్ ది ప్రాపగేషన్ ఆఫ్ కమ్యూనిస్ట్ ఐడియాలజీ ఇన్ ఆంధ్ర 1934–56' అనే అంశంపై సావిత్రి పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినందుకు పిహెచ్‌డి పట్టా ప్రదానం చేసినట్టు నాగార్జున యూనివర్సిటీ పరిశోధన, అభివృద్ధి మండలి సమన్వయకర్త డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి, పలువురు అధ్యాపకులు ఆమెకు అభినందనలు తెలిపారు. పిహెచ్‌డి పట్టా పొందిన సావిత్రి సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించడమే కాకుండా నల్లమల అడవుల్లో అత్యంత ఎత్తైన కొండ పైన బౌద్ధ స్థూపాన్ని, ఆదిమ మానవుల గుహలను, శాసనాలను కనిపెట్టి సావిత్ర చరిత్రకు తన వంతు కృషి చేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, అధ్యాపకులు ఎ.నాగేశ్వరరావు, టి.నరసింహులు, డాక్టర్ పి.వరలక్ష్మి, బాబూరావు, డాక్టర్ వి.వాసవి, ఎస్.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## తలకోనలో ఘనంగా నాలుగవ కార్తీక సోమవారం పూజలు

**యర్రావారిపాలెం, నవంబర్ 17, ప్రభాతవార్త:**



శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో నాలుగవ కార్తీక సోమవారం ఘనంగా నిర్వహించారు. వేలాది సంఖ్యలో భక్తులు, మహిళలు శ్రీ సిద్దేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసి స్వామి వారి అభిషేకం, పూజలు నిర్వహించారు. మహిళలు కేదారేశ్వర వ్రత గౌరీ నోములు నోముకున్నారు. అలాగే కోనేటి వద్ద దీపాలు వెలిగించారు. అన్నదాన సత్రం నందు రైల్వే కోడూరుకు చెందిన కె. సిద్దయ్య ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు చైర్మన్ జె.సోమనాథ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి సి.రవీంద్ర రాజు పాలక మండలి సభ్యులు జి.రాజన్న, సిరివేలు రమేష్, ఎం.శశికళ, జి.రాజేశ్వరి, ఎన్. ఇందిరా, చెంగమ్మ, శోభా, కె.చలపతి, ఎం.ఈశ్వరయ్య, ఎక్స్ అఫిషియో ఎ.సత్య ప్రసాద్ శర్మ, ముఖ్య అర్చకులు ఎ.శివ ప్రసన్న శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జలాశయంలో శివునికి ప్రత్యేక పూజలు

**కల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త**





కార్తీక మాసం నాలుగవ సోమ వారం సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు జలపాతంలో నిర్వహించారు. శ్రీనివాసులు దీక్షితులు శివునికి అభిషేకాలు నీలాభిషేకం, పాలాభిషేకం, గంధాభిషేకం, పసుపు, కుంకుమ, పండ్లు, పుష్పములు, మారేడులతో శివునికి, నందికి జలాశయంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏటా నాలుగవ సోమవారం పూజను ఆనవాయితీగా గత కొన్ని సంవత్స రాలుగా చేస్తున్నారు. ప్రతి సంవత్స రం ఏదో ఒక ప్రాంతంలో వాటర్ పాల్స్ దగ్గర శివుని విగ్రహానికి స్వచ్ఛమైన జలం కింద ఆనవాయితీగా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు.

## సావిత్రమ్మ మహిళా కళాశాలలో మెగా జాబ్ మేళా

**చిత్తూరురూరల్, నవంబరు 17 ప్రభాతవార్త:**

చిత్తూరు నగరం, సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 20వతేది శుక్రవారం 10గంటలకు చెన్నై నోవాక్ కంపెనీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీ హోసూరు, ఇండో ఎంఐఎం కంపెనీలు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.మనోహర్, కెరీర్ గైడెన్స్ కోఆర్డినేటర్ డా.షమ్స్ అక్తర్‌లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ పదవతరగతి, ఇంటర్ ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికేట్స్, రెండు ఫోటోలు తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే అభ్యర్థులు కళాశాలలో రిజిస్ట్రేషన్ ఫీజు కట్టి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్‌నెం. 9440332708, 8919715836లను సంప్రదిం చాలని కోరారు.

## ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ

**చిత్తూరురూరల్, నవంబరు 17 ప్రభాతవార్త:**



కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ మైభారత్ సంఘటన్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో డిసెంబరు 1 నుంచి 7వ తేదీవరకు గుంటూరు నందు ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ నిర్వహించనున్నట్లు చిత్తూరు మైభారత్ జిల్లా యువజన అధికారి బి ప్రదీప్ తెలిపారు. వాలంటీర్లకు ప్రకృతి వైపరీత్యాలు భూకంపాలు, సునామీ, అగ్ని, రోడ్డు ప్రమాదాలు, తుపాను సంభవించినపుడు ధన ప్రాణ నష్టాలు జరగకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొనే వాలంటీర్లకు ట్రాక్ షూస్, టీషర్లు, సర్టిఫికేట్స్, వారం రోజుల పాటు ఉచిత భోజన వసతి, రవాణా సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామని, ఆసక్తి కలిగిన (18–29) వయస్సులోపు గల యువత పాల్గొనవచ్చునన్నారు. ఇతర వివరాలకు గిరింపేటలోని మై భారత్ కార్యాలయం, సెల్ 9908127829ను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ విప్ డా॥ కంచర్లచే ఏర్పాట్ల పరిశీలన

**కుప్పం, నవంబర్ 17 ప్రభాతవార్త**



ప్రభుత్వ విప్,కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకా ంత్ సోమవారం స్థానిక డికెపల్లి చెరువు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనమ్మ కుప్పం పర్యటనలో భాగంగా బుధవారం డికెపల్లి చెరువులో జలహారతి కార్యక్రమం చేపడతారు. ఈనేపథ్యంలో చెరువు మరువను పరిశీలించారు. సోమవారం ఉదయమే చెరువుకు మరువ మొదలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాసరావు, కడ సభ్యుడు రాజ్‌కుమార్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మాజీఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, కొత్తపేటఇన్‌చార్జ్అప్పు, నేతలు డికెపల్లి మణి, నబీఉల్లా, డివి భాస్కర్,సోమశేఖర్, బాబు, గని పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం -

ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకా ంత్

– మృతి చెందిన కార్యకర్త కుటుంబంకు ఐదు లక్షలు !!

**కుప్పం, నవంబర్ 17 ప్రభాతవార్త**



సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల ఆదేశాలతో తెదేపా కార్యకర్తల కుటుంబాలకు తాము అండగా ఉంటామని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మండ లంలోని గణేష్‌పురంకు చెందిన తెదేపా కార్యకర్త రాజు మృతి చె ందడంతో అతనికి పార్టీ తరపున ఐదు లక్షల రూపాయల భీమా చెక్కును సోమవారం రాజుకుటుంబానికి అందజేశారు. రాజు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. దేశంలో ఏ పార్టీ చేయని రీతిలో కార్యకర్తలకు భీమా చేయిస్తున్నది ఒక్క తెదేపాయేనన్నారు. కోటికి పైగా సభ్యత్వాలు పొందిన కార్యకర్తలకు భీమా సౌకర్యంను మంత్రి నారా లోకేష్ కల్పించారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కడ సభ్యుడు రామ చంద్ర, కార్పోరేషన్ డైరెక్టర్ మణి, క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ, యూనిట్ ఇన్‌చార్జ్ దివాకర్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలి

– కడ పి.డి.వికాస్ మర్మత్

**కుప్పం, నవంబర్ 17 ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిషా ్కరంపై అధికారులు దృష్టి పెట్టాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. సోమవారం స్థానిక మండల కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ప్రజలనుంచి వినతులు స్వీకరించి చర్యల నిమిత్తం సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్ నెలలో సిఎం చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన ఉంటుందని అధికారులు జరుగుతున ్న పనులు వేగవంతం చేయాలన్నారు. అవసరమైన ప్రతిపాదనలు సిద ్ధం చేయాలన్నారు. త్వరలోనేశాఖల వారీగా సమీక్ష జరుపుతామన్నారు. ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు చిట్టిబాబు, శివయ్య, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, డిఇలు గురవారెడ్డి, పురుషోత్తం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధికారులను కలసిన పార్కు దుకాణదారులు

**కుప్పం, నవంబర్ 17 ప్రభాతవార్త**



కుప్పం నడిబొడ్డున ఉన్న రాజావారి పార్కు ముందర గల దుకాణదారులు సోమవారం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావులను కలిశారు. ప్రభుత్వం కుప్పం పార్కును పది కోట్లతో అభివృద్ధి పనులు మొదలు పెట్టింది. దీంతో పార్కు ఎదుట దుకాణాలు గల తమకు ప్రత్యామ్నాయం కలిగించేదాకా దుకాణాల నిర్వహణకు అనుమతించాలని దుకాణ దారులు వారిని కోరారు. బస్టాండు సమీపంలోని రాజావారి పార్కు పక్కన ఉన్న ఇరవై అడుగుల కాలువపై సిమెంట్ కట్టడాలు వేయించి ఆపై అక్కడే దుకాణాలు ఏర్పాటుచేయిస్తామని అధికారులు పేర్కొన్నారు. దుకాణదారులకు ప్రభుత్వం తరపున తప్పక న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, పార్కు దుకాణదారులు పాల్గొన్నారు.

## బీఎన్ కండ్రిగ ఏఎంసీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**బుచ్చినాయుడు కండ్రిగ, నవంబరు 17 ప్రభాతవార్త:** బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యాలయాన్ని సోమవారం సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఎంసీ కార్యాలయం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చినాయుడు కండ్రిగ, కేవీబీ పురం, వరదయ్యపాలెం మండలానికి సంబంధించిన ఈ మార్కెట్ కమిటీ అభివృద్ధికి రైతుల శ్రేయస్సు కోసం కృషి చేద్దామని తెలిపారు. ప్రస్తుతానికి ఒక కోటి రూపాయలు నిధులు ఉన్నాయని, మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

**కాణిపాకం, నవంబర్ 17 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తులు సోమవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు కాణిపాకంకు చెందిన లంకిపల్లి పద్మావతి, లంకిపల్లి శివ సుబ్రమణ్యంలు నిత్యాన్నదానం పథకంకు 1,00,700 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తా న్ని ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, , టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో తెలంగాణా సమాచార కమీషనర్

**కాణిపాకం, నవంబర్ 17 ప్రభాతవార్త:**



తెలంగాణా రాష్ట్ర సమాచార కమీషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే ఆయన శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో 4వ కార్తీక సోమవారం పూజలు

**సదుం నవంబర్ 17 ప్రభాతవార్త**



మండల పరిధిలో పలు శివాలయాల్లో 4వ కార్తీక సోమవారం పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం సందర్భంగా మతు కువారిపల్లి మల్లేశ్వర స్వామి ఆలయం, సదుం లోని సుబ్రమణ్య స్వామి ఆలయం, జాండ్రపేటలోని శ్రీ అరుణాచలేశ్వర స్వామి ఆలయం, సదుం లోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలలో మహిళలు ఉదయం నుంచి రాత్రి వరకు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివార్లకు అభిషేకాలు జరిపించారు .అనంతరం విశేషంగా అలంకరించారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను వినియోగించారు.

## నాశిరక నిర్మాణంతో పెచ్చులూడిన వంటగది

–తప్పిన ప్రమాదం

**చౌడేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త**



నాశిరక నిర్మాణంతో వంటగదికున్న పైకప్పు పెచ్చు లూడి కిందకు పడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి నష్టమూ జరుగలేదు. మండలంలోని కాగతి పంచాయతీ మర్రిమాకులపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో నాడు–నేడు పనుల్లో భాగంగా వంట చేసుకోవ డానికి భవనాన్ని నిర్మించారు. భవనంలో సోమ వారం వంటగదికున్న పైకప్పు ఊడి కిందకు పడింది. ఈ సమయంలో వంట చేస్తున్న మహిళ అప్పుడే పనిపై బయటకు రావడంతో ఎలాంటి ప్రాణ నష్టమూ సంభవించలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు.

## సొంత నిధులతో జీబ్రాలైన్లు ఏర్పాటు

**చౌడేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త**



నిత్యం వాహనాలతో రద్దీగా వుండే రహ దారిలో స్పీడ్ బ్రేకర్ల వల్ల ఇబ్బందులు పడు తున్నారు. మరికొందరు రోడ్డు ప్రమాదాలకు గురువుతున్నారు. స్పందించిన గ్రామస్తులు స్పీడ్ బ్రేకర్లపై జీబ్రాలైన్లు వేసారు. చౌడేపల్లి–పుంగనూరు ప్రధాన రహదారిలో లద్దిగం గ్రామముంది. రహదారిలో ఎలాంటి సూచికలు లేకుండా రెండు చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసారు. దీంతో నిత్యం ద్విచక్ర, తేలికపాటి వాహణదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా బోయకొండ గంగమ్మ క్షేత్రానికి ఈ మార్గం గుండానే వెళ్ళాలి కాబట్టి ఈ స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాలు సంభవించి, వాహనదారులు క్షతగాత్రులవుతున్నారు. స్పందించిన మాజీ ఐఎస్ మునివెంకటప్ప సేవా సంఘం సభ్యులు స్పీడ్ బ్రేకర్ల వద్ద జీబ్రాలైన్లను వేసారు. దీంతో వాహనదారులు వారికి కృతజ్ఞతలు తెలుపున్నారు. సంఘం అధ్యక్షుడు మునస్వామి, సభ్యులు వెంకట్రమణ, బ్యాంకు రెడ్డెప్ప, బస్టాండు శేఖర్, కృష్ణప్ప, చెంగల్రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రససోక్తంగా అయ్యప్పస్వామి పడిపూజ

**చౌడేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త**

స్థానిక నేతాజీనగర్‌లోని ప్రకాష్ నివాసంలో అయ్యప్పస్వామి పడిపూజను శాస్త్రసోక్తగా నిర్వ హించారు. మండల వ్యాప్తంగా గల అయ్య ప్పస్వామి మాలధారణ వేసుకొన్న భక్తులు పూజాది కార్యక్రమానికి హాజరయ్యారు. గురుస్వామి కన్నయ్య ఆధ్వర్యంలో అయ్యప్ప, పరమశివుడు, వినాయకస్వామిల పాటలను ఆలపించారు. కన్నెస్వాములు పలు రకాల పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులందరూ కలసి సహపంక్తి భోజనాలు చేసారు.

## మురికి కాలువలకు సత్వరం మరమ్మతులు : మేయర్

**చిత్తూరు, నవంబర్ 17 ప్రభాతవార్త:**

పిహెచ్ కాలనీలోని పలు మురికి కాలువలకు సత్వరం మరమ్మ త్తు పనులు చేపట్టి పూర్తి చేయాలని మేయర్ అముద అధికారు లను ఆదేశించారు. మేయర్ అముద సోమవారం ఎంఇ వెంకట రామిరెడ్డితో కలిసి పిహెచ్ వాడలో పర్యటించారు. చిత్తూరమ్మ గుడివీధి, భజన వీధి, మరాఠ వీధి, కోర్టుడౌన్ ప్రాంతాల్లో మేయర్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు వీధుల్లో దెబ్బతిన్న మురికి కాలువలను పరిశీలించిన మేయర్ అముద వీటికి సత్వరం మరమ్మత్తులు చేపట్టి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

## రేపటినుంచి కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

**కుప్పం, నవంబర్ 17 ప్రభాతవార్త**



సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఈనెల 19–22తేదీల మధ్య కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈమేరకు పర్యటనఖరారైంది. నాలుగు రోజులపాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోను నారా భువనమ్మ పర్యటించనున్నారు. కుప్పం పర్యటనలో భాగంగా డికెపల్లి చెరువుకు జలహారతికార్యక్రమంలో పాల్గొననున్నారు. అలాగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలు, మహిళలతో మాట్లాడే అవకాశాలు ఉన్నాయి. నారా భువనమ్మ పర్యటన పూర్తి వివరాలు మంగళవారం వెల్లడించనున్నారు.

## నాణ్యమైన సిమెంట్ రోడ్డు: వేయండి మండల టిడిపి అధ్యక్షుడు

**పాలసముద్రం, నవంబర్ 17 ప్రభాతవార్త**

పాలసముద్రం మండలంలోని ఆముదాల పంచాయతీకి చెందిన జయలక్ష్మి పురంలో సుమారు 12 లక్షల వ్యయంతో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తో నూతన సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నూతనంగా మండల అధ్యక్షుడి గా ఎన్నికైన తాళ్లూరు శివ తన సొంత పంచాయతీలో జరిగే సిమెంట్ రోడ్డు నిర్మాణ స్థలానికి చేరుకుని సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించినట్టు సమపాళ్లతో ప్రజలకు నాణ్యమైన సిమెంట్ రోడ్డును వేయాలని అధికారులకు సూచించాడు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సతీష్, ఉపాధి హామీ ఎపిఒ మార్గరెట్ మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీకదీపం

**పుంగనూరు, నవంబర్ 17 ప్రభాతవార్త**



పట్టణంలోని పురాతన పుష్కరిణి లో కార్తీక మాసంలోని చివరి సోమవారం నిర్వహించిన లక్షదీపారాధన వైభవంగా జరిగింది. సాయంత్రం వేళ మొదలైన దీపారాధనకు భక్తులు భారీగా తరలి వచ్చి కోనేటి ప్రాంగణం కిక్కిరిసింది. వేలాదిమంది భక్తులు ఓం నమఃశ్శివాయ అనే పంచాక్షరి నామాన్ని జపిస్తూ భక్తి భావంతో దీపాలు వెలిగించి శ్రీ కాశీ విశ్వనాధుని దర్శించుకున్నారు. భక్తుడు గంగాధర్ వేలాదిమంది భక్తులకు ప్రసాద వినియోగం నిర్వహించారు. పట్టణ సీఐ సుబ్బరాయుడు తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి విధులు నిర్వహించారు.

# విశాఖ సిఐఐ సమ్మిట్‌పై సమావేశం




గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా జరిగిన విశాఖ సిఐఐ సమ్మిట్‌పై జరుగుతున్న మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇతర దేశాలకు వెళ్లి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్‌లు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని పర్యటించి, 613 ఒప్పందాలు ద్వారా 13,25,716 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. దీని వలన 16 లక్షల 13 వేల 188 ఉద్యోగం అవకాశాలు వచ్చాయని, అంచనాలకు మించి ఈ రోజు పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న పరిశ్రమలను వైసిపి ప్రభుత్వం వేరే రాష్ట్రాలకు తరిమేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మా నాయకులు కష్టపడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం దెబ్బకు రాష్ట్రం వదిలి వెళ్లిన కంపెనీలు మా నాయకుడుని చూసి తిరిగి రాష్ట్రంకు వస్తున్నాయన్నారు. గూడూరు నియోజకవర్గంలో కూడా క్రిస్ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొన్న 43 ఎకరాలలో ఎంఎస్ఎంఈ పార్క్‌కు శంఖుస్థాపన చేసామని అన్నారు.

## కార్తీక సోమవార పూజలు



సూళ్లూరుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త
కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని సూళ్లూరుపేటలోని శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకారం చేశారు. దేవస్థానం ఛైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, అర్చకులు పేటేటి సునీల్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అభయ శంకర ఆలయంలో ఎంఎసి ఛైర్మన్ ఆకుతోట రమేష్ పర్యవేక్షణలో, అర్చకులు రమణయ్య సారథ్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి పూజలు చేసి దీపాలు వెలిగించారు. శివాలయాలన్నీ శివ నామస్మరణతో మార్మోగాయి.

## ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు



సూళ్లూరుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త
కార్తీక మాసం సందర్భంగా సూళ్లూరుపేటలోని యశోద రెసిడెన్సీ, శ్రీనగర్ కాలనీలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోమాతకు పూజలు చేసిన అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. యశోద రెసిడెన్సి సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## మక్కా ఉమ్రా యాత్రికుల బస్సు ప్రమాదం చాలా బాధాకరం



గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త
సౌదీ అరేబియాలో మక్కా నుండి మదీనా వెళ్లే దారిలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో పలువురు మృతి చెందారని, ఈ ప్రమాదంలో తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు పదహారు మంది మరణించడం పట్ల మగ్దూమ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధన చేశారు. ఈ సందర్భంగా మగ్దూమ్ మాట్లాడుతూ ఉమ్రాయాత్రలో భాగంగా మక్కా నుండి మదీనా వెళుతున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురయ్యి అందులో ప్రయాణిస్తున్న 42 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందజేయాలని కోరారు.

## పుట్టిన బిడ్డల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి ::సిడిపిఒ



బాలాయపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త
ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కార్యక్రమం పై మండల కేంద్రమైన బాలాయపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా గర్భవతిని, బాలింతలను, పుట్టిన ఆడ శిశువును ఆన్లైన్లో నమోదు చేసి, తల్లి బిడ్డ యోగక్షేమానికి ఆర్థిక సాయం అందించడం వంటి అంశాలపై సిడిపిఒ శంషాబాద్ అవగాహన కల్పించారు. జనన సమయంలో లింగ నిష్పత్తిని మెరుగుపరచడానికి, ఆడ భ్రూణహత్యలను నివారించడానికి దోహదం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని ఆమె అన్నారు. ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు సమన్వయంతో కలిసిగా ఈ నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. మొదటి ఆడ బిడ్డకు రెండు విడతలుగా రూ.5000, రెండవ ఆడా బిడ్డకు రూ.6000 ప్రయోజనం అందించబడుతుందని ఆమె అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో జయంపు, బాలాయపల్లి అంగన్వాడి కార్యకర్తలు, బిపిఏ అనురాధ, సూపర్వైజర్ శేషమ్మలు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక సోమవారం పూజలు



బాలాయపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త
మండలం సుబ్రహ్మణ్యం గ్రామంలో వెలసి వున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా శ్రీ శ్రీ సిద్దేశ్వర స్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు మహిళా భక్తులు వెలిగించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొని, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు విచ్చేసి శ్రీ సిద్దేశ్వర స్వామి, శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వార్లను స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. దీప కాంతులతో ఆలయం దేదీప్యమానంగా వెలుగొందింది.

## పంట వివరాలు నమోదు చేసుకోవాలి

సూళ్లూరుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త
ప్రతి రైతు రైతు సేవా కేంద్రం నందు ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలియజేశారు సోమవారం మండల వ్యవసాయ అధికారి కాంచన ఆదేశాల మేరకు సూళ్లూరుపేట మండల పరిధిలోని మంగా నెల్లూరు గ్రామం నందు గ్రామ సభ నిర్వహించారు. ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వ రాయితీలు వడ్డీ లేని రుణాలు అర్హత పొందేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి ధాన్యం అమ్మేందుకు ఈ పంట నమోదు తప్పనిసరిగా అవసరమని వ్యవసాయ అధికారులు రైతులకు తెలియజేశారు.

## హిందూపురాన్ని అశాంతిపురంగా మారుస్తున్నారు?



శ్రీసిటీ (తడ), నవంబర్ 17 ప్రభాతవార్త
హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రోద్బలంతోనే ఆయన పీఏల ఆదేశాల మేరకు టీడీపీ గూండాలు హిందూపురం వైఎస్సార్సీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టిడిపి శ్రేణులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీ యడానికి ప్రయత్నించే ఇటువంటి అరాచక చర్యలు ఎప్పటికీ సహించబోవడం లేదని స్పష్టంచేశారు. కార్యాలయాలపై దాడులు చేయడం అంటే ప్రజల ప్రతినిధి సంస్థలపై దాడి చేసినట్టేనని పేర్కొన్నారు. పోలీసులు మొత్తం ఘటనను ప్రత్యక్షంగా చూసినా చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమని, ఇది న్యాయవ్యవస్థను ఎక్కడికి నెట్టేస్తుందో ఆలోచించాల్సి న సందర్భ మని తెలిపారు.

## శ్రీసిటీ పరిశ్రమల వితరణతో నూతన విద్యావసతుల ప్రారంభం

శ్రీసిటీ (తడ), నవంబర్ 17 ప్రభాతవార్త




శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో శ్రీసిటీలోని ఎన్ఎస్ ఇన్సుమెంట్స్, వీఆర్వీ పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక భాధ్యత చర్యల్లో భాగంగా రూ.58 లక్షలతో నిర్మించిన నూతన విద్యా వసతులను ఆయా సంస్థల ప్రతినిధులు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. సత్యవేడులో 46 లక్షల రూపాయలు వెచ్చించి 3 విశాల గదులతో నిర్మించిన బీసీ బాలుర కళాశాల హాస్టల్ భవనాన్ని ఎన్ఎస్ ఇన్సుమెంట్స్ ఇండియా పరిశ్రమ ఎండీ హాజీమే కజోకా, శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు. గతంలో హాస్టల్ విద్యార్థులు శిథిలావస్థకు చేరిన భవనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నూతన భవనంతో కష్టాలు తీరుతాయని ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి డివిజన్ అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి మునీంద్ర పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన శ్రీసిటీ మరియు ఎన్ఎస్ ఇన్సుమెంట్స్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఇన్సుమెంట్స్ డీజీఎం వెంకటేష్, సిఎస్ఆర్ కమిటీ సభ్యులు మల్లీశ్వరన్, పృధ్వి, మహేష్, ప్రసాద్, హాస్టల్ వార్డెన్లు రామయ్య, గంగాధరం, శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో శ్రీసిటీలోని చార్ట్‌వీఆర్వీ పరిశ్రమ రూ. 12 లక్షల ఖర్చుతో సత్యవేడు మండలం వానెల్లూరు గ్రామంలో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనం, వంటగదులను వీఆర్వీ సంస్థ డైరెక్టర్ (హెచ్ఆర్) యామిని సిన్హా, తయారీ విభాగం హెడ్ ప్రసంజిత్ లాంఛనంగా ప్రారంభించారు. ఎన్ఎస్ ఇన్సుమెంట్స్, వీఆర్వీ సంస్థల సీఎస్సార్ చర్యలను శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి అభినందించారు.

## ఎరువుల దుకాణాల తనిఖీలు



వెంకటగిరి, నవంబర్ 17, ప్రభాతవార్త
పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఏడిఏ అనసూయ ఏవో సుజాత తనిఖీ చేశారు. ఇటీవల 10 రోజుల పాటు లైసెన్స్‌ను రద్దు చేసిన ఎరువుల దుకాణాల లైసెన్స్‌ను స్టాక్ నిల్వలు తనిఖీ చేసి ఈ రోజు వారి లైసెన్సులను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు మాట్లాడుతూ పట్టణంలో ప్రైవేట్ డీలర్లు యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నట్ల తమ దృష్టికి వస్తె ఈ దఫా లైసెన్సును శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో సిబ్బంది పాల్గొన్నారు.

## 15 నెలలుగా ఉడకని కందిపప్పు



కోట, నవంబర్ 17 ప్రభాతవార్త
రేషన్ కార్డుదారులకు గత 15 నెలల నుంచి కందిపప్పు అందడంలేదు. పౌరసరసరఫరాల సంస్థ నుంచే జిల్లాకు కేటాయింపులు లేకపోవడంతో డిలర్లు డీడీలు తీయలేదు. ప్రస్తుతం రేషన్ దుకాణాల్లో కేవలం బియ్యం, చక్కర మాత్రమే అందిస్తున్నారు. జిల్లాలో రేషన్ కార్డులున్న వారిలో ఎక్కువ మంది పేదలున్నారు. బహిరంగ మార్కెట్‌లో అధిక ధరను వెచ్చించి కందిపప్పు కొనుగోఁ చేసే శక్తి లేదు. వీరంతా చౌక దుకాణాలు ఆశ్రయిస్తుంటారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో కందిపప్పు రూ 120 నుంచి రూ 140 వరకు ఉంది. రేషన్ దుకాణాల ద్వార రూ 70 కే ఇవ్వడంతో కార్డదారులు కొనుగోలు చేసేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల సరకులను అదిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఇక్కడ ప్రజలు గుర్తు చేస్తున్నారు.

## కోదండరామ స్వామి ఆలయంలో పూజలు

బాలాయపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త
మండల కేంద్రమైన బాలాయపల్లిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ కోదండ రామ స్వామి దేవస్థానంలో కార్తీక మాస సోమవారం పర్వదినం సోమవారం సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు, విశేష పూజలు ఘనంగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి విశేష సంఖ్యలో మహిళా భక్తులు విచ్చేసి వ్రతాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానంలో శ్రీ సత్యన్నారాయణ స్వామి వారి చిత్రపటాన్ని, కలిశాన్ని ప్రత్యేక పీఠంపై ఏర్పాటు చేసి స్వామి వారికి విశేష పూజలు శాస్త్రోక్తంగా వేదపండితులు నిర్వహించారు.

## ఆకట్టుకున్న పుష్ప, శిల్ప ఆయుర్వేద ప్రదర్శనలు



తిరుచానూరు, నవంబర్ 17 ప్రభాత వార్త :
తిరుచానూరు కార్తీక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ప్రతి సంవత్సరం భక్తుల వినోదం కోసం తితిదే అమ్మవారి శుక్రవారపు తోటలో ఉద్యానవనం విభాగం ఏర్పాటు చేసిన పుష్ప, శిల్పకళా, ఆయుర్వేద ప్రదర్శనలు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింగల్, తిరుపతి జేఈవో వీరబ్రహ్మం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం స్థానికులు భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శించి ఫోటోలు సెల్ఫీలు దిగుతూ ఆనందించారు.

## 19న స్వర్ణమ్మ హారతులకు విస్తృత ఏర్పాట్లు



శ్రీకాళహస్తి, నవంబర్ 17 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం మాస శివరాత్రి సందర్భంగా జీవనది స్వర్ణముఖి నదిలో 'గంగా హారతులకు' సుమూహూర్తంగా నిర్ణయించారు. స్వర్ణముఖి తీరాన్ని కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేసారు. అయితే సోమవారం ఉదయం నుంచి తుఫాను హెచ్చరికలతో ఆందోళన చెందుతు న్నారు. వేలాది మహిళలు వస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేసారు. అయితే బుధవారం సాయంత్రం 7గంటలకు హారతులని విస్తృతంగా ప్రచారం చేసారు. ఈ ఏడాది ధర్మకర్తల మండలి నియామకం జరిగింది. ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరయ్యే కార్యక్రమాలకు భారీ ఎత్తున భక్త జనం కదలి వస్తారని అంచనా. ఈ ఏడాది స్వర్ణముఖి నదిలో నిండుగా ఉంది.

ప్రతిష్టాత్మకంగా స్వర్ణమ్మ హారతులు:
శ్రీకాళహస్తీశ్వరాలయంప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ హారతులకు' విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయం సారథ్యంలో ఈ నెల 19న స్వర్ణముఖి నదిలో హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. స్వర్ణమ్మ హారతులు పట్టణ ప్రజల ఆకాంక్ష అన్నారు. ఈ నెల 19న అమావాస్య రోజు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారన్నారు. వచ్చిన భక్తులు, ముఖ్యంగా మహిళా భక్తులు కార్తీక మాసంలో శివాలయంలో దీపం వెలిగించుటకు నదిలో హారతులివ్వటానికి ఎంతో ప్రాధాన్య ఇస్తారన్నారు.

## యువకుడు అనుమానాస్పద రీతిలో మృతి

### - ఒఎన్ కొత్తూరు చెరువులో తేలిన మృతదేహం !!



గుడుపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త
మండలంలోని ఒఎన్ కొత్తూరు చెరువులో ఒమృతదేహం సోమవారం తేలడంతో పోలీసులు అనుమానాస్పద రీతిలో మృతి కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీనివాసులు తెలిపిన మేరకు వివరాలిలా.. తమిళనాడు రాష్ట్రం హోసూరుకుచెందిన శేఖర్ కుమారుడు గోకుల్ (23) తన స్నేహితుడు అయిన జగ దీష్, మరికొందరితో ఆదివార ం సాయంత్రం ఒఎన్ కొత్తూరుచెరువు వద్దకు వచ్చారన్నారు. అయితే సోమవారం ఉదయం కల్లా శవమై చెరువులో తేలాడన్నారు. సంఘటనా స్థలిని డిఎస్పీ పార్థసారథి, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్‌లు పరిశీలించారు. మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## హిందూ సనాతనధర్మం కాపాడుకోవాలి



తిరుపతి, నవంబర్ 17ప్రభాతవార్త:
హిందూ సనాతనధర్మాన్ని కాపాడుకోవాలని చిన్మయ మిషన్ నిర్వహించిన గీతా పోటీల్లో గీతం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గీతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పి.యేషిత ప్రథమ బహు మతిగా నిర్వాహకుల చేతులమీదుగా నగదు బహుమతి, మెమెటో అందుకుంది.

# గూడూరు డివిజన్

## దేవునివెల్లంపల్లిలో భక్తిశ్రద్ధలతో కార్తీకమాసం పూజలు



డక్కిలి, నవంబరు 15 ప్రభాతవార్త;
డక్కిలి మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన దేవునివెల్లంపల్లి గ్రామంలో వెలసి ఉన్న స్థంబాలగిరి ఈశ్వరయ్య దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా సోమ వారం మహిళలు కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈశ్వరయ్య స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకు న్నారు. అనంతరం లక్ష్మీదేవి, నవగ్రహాలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ,మాదావాయపాళెం సొసైటీ అధ్యక్షుడు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, దేవస్థానం ఈవో శ్రీనివాసులు తగు ఏర్పాట్లు చేశారు. డక్కిలి ఎస్సై శివశంకర్ బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు. భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం జరిగింది.

## మంచినీటి సమస్యలు లేకుండా తగు చర్యలు

డక్కిలి, నవంబరు.13 ప్రభాతవార్త;
డక్కిలి మండలంలో మంచినీటి సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు డక్కిలి ఎంపీపీ గోను రాజశేఖర్ తెలిపారు. స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మంచినీటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అంతేగాక మండల పరిషత్ కార్యాలయంలో మంచినీటి సరఫరాకు కూడా ఆటంకాలు లేకుండా పైపులు నూతనంగా వేయించినట్లు వివరించారు. మండల కార్యాలయంలో ఇటీవల మంచినీటి బోరు మోటారు చెడిపోగా కొత్త మోటారును ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఇక ఇదే కార్యాలయంలో దెబ్బతిన్న కిటికీలు స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేస్తన్నట్లు చెప్పారు. గ్రామాలలో బోర్లు చెడిపోయిన 24 గంటల్లోగా రిపేర్లు చేయిస్తున్నట్లు తెలియజేశారు. ఇందుకోసం ఇద్దరు బోరు మెకానిక్‌లు ఉన్నారని చెప్పారు.

## బాధితులకు ఆర్థికసాయం



నాయుడుపేట రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త
నాయుడుపేట పట్టణంలోని లోతువాని గుంటలో ఈ నెల 16వ తేదీన గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పూరిల్లు దగ్ధమైన బాధితురాలు సుబ్బమ్మకు నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం స్థానిక టీడీపీ నేతలతో కలిసి ఆయన లోతువాని గుంటలో బాధితురాలి వద్దకు వెళ్లి దగ్ధమైన పూరిల్లు పరిశీలించారు. అనంతరం తన వంతు సహాయంగా పదివేల రూపాయల నగదు అందజేశారు. ఆయన వెంట టీడీపీ నాయకులు వినుకొండ ధనంజయ, కె.శ్రీనివాసులు, గుంటూరు లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## రాష్ట్రానికి విరివిగా పరిశ్రమలు :- శీలం కిరణ్ కుమార్



గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త
రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ దేశ విదేశాల నుండి అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని గూడూరు పట్టణానికి చెందిన టిడిపి రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు అందరికీ ఉద్యోగాలు రావాలని దేశ విదేశాల నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, ఇజ్రాయిల్, వైయస్సార్, శివకుమార్, సునీల్, శ్రీనివాసులు, పార్వతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

### - జూనియర్ సివిల్ జడ్జ్ విష్ణువర్మ



వెంకటగిరి, నవంబర్ 17, ప్రభాతవార్త
వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదేనని జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ తెలిపారు. కోర్టు ఆవరణలో సీనియర్ సిటిజెన్స్ డే సందర్భంగా వృద్ధులతో సమావేశం నిర్వహించారు. వృద్ధాప్యంలో పిల్లలు చూసుకోకపోతే తమకు ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లల పేరు మీద ఆస్తి ఒకవేళ మార్చి ఉంటే వాటిని రద్దు చేసి తిరిగి ఇప్పించే అధికారం జిల్లా కలెక్టర్‌కి ఉందని వారికి ఫిర్యాదు చేస్తే న్యాయం చేస్తారని తెలిపారు. వృద్ధులకు కోర్టులో సత్వర న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారని చెప్పారు. సిఐ ఏవి రమణ, న్యాయవాదులు రాజేష్, వేణు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను పూర్తి చేయండి



వెంకటగిరి, నవంబర్ 17, ప్రభాతవార్త
పట్టణంలో అసంపూర్తిగా ఉన్న టిట్కో గృహాల పనులను వెంటనే పూర్తి చేయాలని వైసిపి ఆర్టిఐ విభాగం అధ్యక్షులు, కౌన్సిలర్ ఆరి శంకరయ్య తెలిపారు. గృహాల చుట్టూ ముళ్ళ చెట్లు మలిచి నివాసం ఉంటున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కమిషనర్ వెంకట్రామిరెడ్డికి ఫిర్యాదు చేశారు. గృహాల లబ్ధిదారులకు గృహాల లబ్ధిదారులకు కరెంటు మీటర్ల బిగించినందుకు వైసిపి నియోజకవర్గం నేదురు మల్లి రాంకుమార్ రాంకుమార్ రెడ్డి లబ్ధిదారులకు చెల్లించాలని తెలిపారు. 1125 మంది గృహాల్లో చేరి ఉన్నారని తెలిపారు. ప్రభువైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. సమస్యలపై వచ్చిన వినతిపత్రం అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

## వంటింట్లో కూరగాయల మంట



కోట, నవంబర్ 17 ప్రభాతవార్త
నిత్యావసర వస్తువులైన కూరగాయల ధరల రోజురోజుకీ పెరుగుతున్నాయి. మార్కెట్ వెళ్లాలంటేనే పేద, మద్య తరగతి ప్రజలు జంకుతున్నారు. ప్రస్తుతం ఏ కూరగాయ కొన్నాలన్న కిలో రూ.50 కంటే తుక్కవ లేదు. ప్రతి వంటకంలో టమాట తప్పనిసరి ఉండాల్సిందే. దీని ధర కిలో 80 పలుకుతోంది. ఫలితంగా నెలవారీ ఖర్చు రెండు రెట్లు పెరిగిందిని సామాన్య ప్రజలు వాపోతున్నారు. గతంలో రూ 1000తో నెల సరిపడా కూరగాయలు వచ్చేవని ప్రస్తుతం రెట్టింపు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. కార్తిక మాసంలో వినియోగం పెరగడంతో పాటు ఇటీవల తపాన్ల పంటలు దెబ్బతినడంతో ధరలు పెరగడానికి కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు.

## ఆకాశదీపాన్ని ఆవిష్కరిస్తున్న విశాల



శ్రీకాళహస్తి, నవంబర్ 17 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమం ఆకాశదీపం ఆవిష్కరణ. ఈ నేపథ్యంలో కార్తీక మాసం చివరి సోమవారం కార్తీక దీపాన్ని ధర్మకర్తల మండలి సభ్యురాలు కోలా విశాలాక్షి ఆవిష్కరించారు. సాయంత్రం ఆవరణలోని కోట మండపం వద్ద ఆలయ పౌరోహితులు వేద మంత్రాలు పఠిస్తుం డగా సంప్రదాయ బద్ధంగా ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు.

## మొదలియార్ కార్పొరేషన్ డైరక్టర్‌కు సన్మానం




పుత్తూరు, నవంబరు 17 ప్రభాతవార్త :
రాష్ట్ర మొదలియార్ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరక్టర్‌గా నియమితులైన తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్. ధనపాల్‌ను సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మైనార్టీ విభాగం నాయకులు ఘనంగా సన్మానించారు. దుశ్శాలువాలతో సత్కరించారు. అల్లాహ్ ఆశీస్సులతో ధనపాల్‌కు మరిన్ని పదవులు రావాలని ప్రార్థించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు, మైనార్టీ నాయకులు మహ్మద్ నబీ, రఫీ, అమీర్‌జాన్, కరీం, అలిషా, రంజాన్, పటేల్, రజా మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.